# SWETCHA GORA EYE BANK

Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**vasavya@swetchagoraeyebank.org **Ph:**2472370, 9704020303 **Website:**www.swetchagoraeyebank.org

| Smt Chennupati Vidya Ex-M.P. | Smt G Rashmi | Dr G Samaram |
|---|---|---|
| President | Secretary | Executive Director |



ప్రచురార్థం

## స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలో నేటి నుండి నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు ప్రారంభం

- ఆగస్టు 24, 2017

"నేత్రదానం మహోన్నత దానం. ఒక వ్యక్తి మరణించినప్పటికీ తాను చేసిన నేత్రదానంతో ఇంకొకరి కంటి వెలుగై జీవించవచ్చు. నేత్రదానానికి ప్రతి ఒక్కరు తమ సంకల్పాన్ని తెలియచేయాలి. నల్లగుడ్డు అంధత్వ నివారణలో భాగస్వాములు కావాలి" అని జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ రమణ కుమార్ స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ నిర్వహిస్తోన్న నేత్రదాన ప్రచార పక్షోత్సవాలని ప్రారంభిస్తూ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో రోజుకి కనీసం ఒకరిద్దరు మరణిస్తున్నారని, వాళ్ళకి సంబంధించిన వాళ్ళు నేత్రదానానికి ముందుకు వచ్చినట్లయితే పోలీసు శాఖకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. పోలీసు వారు కూడా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి నేత్రాలను దానం చేయడానికి వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహిస్తామని అన్నారు. నేత్రదానం ఒక ఉద్యమంగా కొనసాగినప్పుడే నల్లగుడ్డు అంధత్వాన్ని నివారించడం కుదురుతుందన్నారు. అంధత్వం అనేది ఆ వ్యక్తికి భారం కాదని, కుటుంబానికి, సమాజానికి భారమని, సమాజం ఎంతగానో ఆ వ్యక్తి శక్తి సామర్థ్యాలును కోల్పోతుందని అన్నారు. భారతదేశంలో నేత్రదానంతో చూపు కలిగితే లక్షలాదిమంది సమాజాభ్యున్నతికి పాటుపడగలరని అన్నారు. ఈ దిశలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. మరో ముఖ్య అతిధి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ జి.వి.రామారావు మాట్లాడుతూ నేత్రదాన విషయంలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని, రోటరీ క్లబ్‌లు ఈ విషయంలో అంకిత భావంతో కృషి చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలసికట్టుగా కృషి చేసినప్పుడే అంధత్వం వంటి సామాజిక సమస్యలు తేలికగా పరిష్కారం అవుతాయన్నారు. ఈ నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ప్రారంభ సభకు అధ్యక్షత వహించిన మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్య మాట్లాడుతూ అపోహలు, భయాలు విడనాడి నేత్రదానానికి ముందుకు రావాలని అన్నారు. తొలుత స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥సమరం మాట్లాడుతూ స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ద్వారా ఇంతవరకు 885మంది నల్లగుడ్డు అంధత్వం ఉన్నవారికి చూపుని ప్రసాదించడం జరిగిందన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ప్రారంభించిన ఈ 22 సంవత్సరాల్లో సమాజంలో నేత్రదానం గురించి అవగాహన కలిగించడానికి ఎన్నో కార్యక్రమాలని చేపట్టిందన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ స్థానం సంపాదించిందని, ఐ బ్యాంక్ కార్యాకలాపాల్లో దేశంలోని అగ్రగామి ఐ బ్యాంకుల సరసన ప్రతిష్టాత్మక స్థానం పొందిందని అన్నారు. అధిక సంఖ్యలో ఈ ప్రారంభ సభలో పాల్గొన్న పలువురు తమ నేత్రాలని దానం చేస్తున్నట్లు ప్రతిజ్ఞా పత్రాలు నింపి తమ సంసిద్ధతని తెలియచేసారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ మేనేజర్ శ్రీ డి.రవి కుమార్ ఈ పక్షోత్సవాలలో జరిగే కార్యక్రమాలని వివరించారు. నేత్రదానం గురించి అవగాహన పెంపొందించడానికి ఈ పక్షోత్సవ సందర్భంలో నేత్రదానంపై కాలేజీ, హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఆగస్టు 30న వ్యాసరచన, 31న పెయింటింగ్, సెప్టెంబరు 1న పాటల పోటీలు, 2న క్విజ్ పోటీ వాసవ్య మహిళా మండలిలో నిర్వహిస్తున్నట్లు తెలియచేసారు. శ్రీమతి రశ్మి వందన సమర్పణ చేసారు.